ఆగస్టు 2012

# గ్రంథాలయ సర్వస్వం

రూ. 20/-

ISSN 0972-8140



HAPPY
INDEPENDENCE
DAY

# గ్రంథాలయ సర్వస్వం

గ్రంథాలయ వయోజన విద్యోద్యమాల మాసపత్రిక

సంపుటి : 73 ఆగష్టు 2012 సంచిక : 5


## విషయ సూచిక


- సంపాదకీయం 1
- జ్ఞాన సమాజంలో రంగనాథన్ సిద్ధాంతాల ఔచిత్యం 3
  - డాక్టర్ పి.ఎస్.జి. కుమార్
- ప్రఖ్యాత గ్రంథకర్తగా డా.ఎస్.ఆర్. రంగనాథన్ 5
  - ఆచార్య ఏ.ఎన్. రాజు
- తమిళనాడు పౌర గ్రంథాలయాల సంచాలకుల నియామకంపై మద్రాసు హైకోర్టు తీర్పు 8
- Electronic Sources and Services in Digital Ambience; A Boon or Bane ? – Dr. K.H. Suneetha 14

అక్షరవాణి

- శ్రీమదాంధ్ర మహాభాగవతము-పోతన భావుకత్వము 17
  - వనం వేంకట ప్రసాదరావు
- విదురగీత-భగవద్గీత తులనాత్మక పరిశీలన 19
  - డా॥ పి.వి. హనుమత్ శాస్త్రి
- రెండవకోణం (కథానిక) 21
  - శ్రీమతి జి. మేరీ కృపాబాయి

పుస్తక సమీక్ష

- Corporate Social Responsibility and Public libraries 25
  - Dr. B. Ramesh Babu
- విశ్వవిద్యాలయ గ్రంథాలయాలలో సమాచార విజ్ఞానం 26
  - ఎన్. యాదగిరి.
- రాష్ట్ర వ్యాప్తంగా వివిధ గ్రంథాలయాలలో విద్యాపక్షోత్సవాలు 27
- వార్తలు - విశేషాలు 31



**పత్రిక చందా వివరాలు :**

సంవత్సర చందా : రు. 200/-
శాశ్వత చందా : వ్యక్తులకు రు. 1000/-;
సంస్థలకు రు. 2,000/- చందా పైకం
'ఆంధ్రప్రదేశ్ లైబ్రరీ అసోసియేషన్, విజయవాడ'
పేర బ్యాంకు డ్రాఫ్టు ద్వారా పంపవచ్చును.



సంపాదకురాలు
డాక్టర్ రావి శారద

సంపాదక వర్గం
ఆచార్య ఏఏఎన్ రాజు
ఆచార్య బి. రమేష్ బాబు
ఆచార్య ఆర్ఎస్ఆర్ వరలక్ష్మి
డాక్టర్ ఎమ్. కోటేశ్వరరావు
శ్రీ ఎవిఎన్ రాజు


## మద్రాసు హైకోర్టు తీర్పుకు ఆహ్వానం...

మనదేశంలో అప్పటి మద్రాసు రాష్ట్ర ప్రభుత్వం మొట్ట మొదటిసారి మద్రాసు పౌర గ్రంథాలయ చట్టాన్ని ఏప్రిల్ 1, 1950 నుండి అమలులోనికి తీసుకువచ్చింది. ఆ తరువాత మిగతా రాష్ట్రాలు పౌర గ్రంథాలయ చట్టాలను అమలులోనికి తీసుకు వచ్చాయి. మద్రాసు పౌర గ్రంథాలయ చట్టంలో పరిచ్ఛేదం 4 ప్రకారం ప్రభుత్వం పౌర గ్రంథాలయాల సంచాలకుని నియమిస్తుంది. సంచాలకుడు నిర్వహించవలసిన 6 ప్రధాన విధులు కూడా విశదీకరించబడినాయి. ఈ చట్టం అమలుపరచుటకు భారత రాజ్యాంగం 309 నిబంధన ప్రకారం తగిన నియమ నిబంధనలు రూపొందించబడినాయి. సంచాలకుని నియమించుటకు యిందులో తగిన నియమావళి చాలా స్పష్టంగా రూపొందించబడింది.

నియమం 3 లో సంచాలకుని నియామకం; నియామం 4 లో సంచాలకుని విద్యార్హతలు స్పష్టీకరించ బడినాయి. నియమం 3(i)లో కన్నెమెరా పౌర గ్రంథాలయ భాండాగారిని పదోన్నతిపై సంచాలకునిగా నియమించడం, (ii) యిదే సర్వీసులోగల అధికారిని పదోన్నతిపై బదిలీచేయటం, (iii) ఇతర సర్వీసుల నుండి బదిలీచేసి నియమించడం. నియమం 4 లో వివిధ నియమ పద్ధతులలో ఎ) పదోన్నతి లేదా బదిలీ, దీనికి సంబంధించిన విద్యార్హతలు పేర్కొనబడినాయి. i) గ్రంథాలయ సమాచార శాస్త్రంలో మాస్టర్స్ డిగ్రీ, ii) విశ్వ విద్యాలయంచే ప్రదానం చేయబడిన కళలకు సంబంధించి సాంప్రదాయ విషయాలలో మాస్టర్స్ డిగ్రీ (భాషలు, విజ్ఞాన శాస్త్రాలు, వాణిజ్య శాస్త్రం మినహా) iiii) బోధనలో విశ్వ విద్యాలయం ప్రదానం చేసే డిగ్రీ, iv) గ్రంథాలయ, సమాచార శాస్త్రంలో మాస్టర్స్ డిగ్రీని సంపాదించిన తర్వాత కనీసం 10 సం॥ల అనుభవం.

ఇక రెండవ అంశం బదిలీద్వారా నియామకం. దీనిక్రింద 4 అంశాలు ఉటంకించబడినాయి. మొదటి 3 అంశాలు పదోన్నతి లేదా బదిలీకి సంబంధించిన మూడు అంశాలుగా యధావిధిగా పేర్కొన బడినాయి. నాలుగవ అంశంలో గ్రంథాలయ సమాచార శాస్త్రంలో మాస్టర్స్ డిగ్రీ పొందిన తర్వాత కనీసం 15 సం॥లు అనుభవం కలిగి ఉండాలి. ఈ నిబంధనలు 1972 లో రూపొందించబడి అమలులోనికి వచ్చాయి.


1981 నుండి యీ నిబంధనల అమలులో ప్రభుత్వం నీరు కార్చింది. ప్రభుత్వం పేర్కొనబడిన విద్య, ఇతర అర్హతలు కలిగిన శ్రీ వి. తిల్లైనాయగం 31-07-1972 నుండి 27-02-1981 వరకు పౌర గ్రంథాలయాశాఖ సంచాలకునిగా పనిచేశాడు. ఆ తరువాత 1981 నుండి 2011 వరకు నియమించబడిన 23 మంది సంచాలకులకు ప్రభుత్వం పేర్కొనబడిన విద్యార్హతలు లేకపోయినా విద్యాశాఖలో పనిచేసిన అధికారులనుండి బదిలీచేసి పౌర గ్రంథాలయ శాఖకు సంచాలకులుగా నియమించింది. ఈ పరిస్థితిని చక్కదిద్దుటకు తమిళనాడు గ్రంథాలయ సంఘం ముందుకు వచ్చి మద్రాసు హైకోర్టులో ఏప్రిల్ 2011 నాడు రిట్ పిటీషన్ వేసింది. దీనిని తమిళనాడు

పుస్తక సమీక్ష

# విశ్వవిద్యాలయ గ్రంథాలయాలలో సమాచార విజ్ఞానం

మానవుని నిత్య జీవితంలోని కార్యకలాపాలన్నింటి పైన ఎనలేని ప్రభావాన్ని చూపుతుంది సాంకేతిక పరిజ్ఞానం.ఆధునిక గ్రంథాలయాల పని తనం, నిర్వహణలో అంతులేని మార్పులను, అద్భుతమైన నూతన ఒరవడులను సృష్టించింది సాంకేతిక విజ్ఞానం.

గ్రంథాలయాలలో సాంకేతిక సమాచారాన్ని వినియోగించడం వలన పాఠకులకు ప్రభావవంతమైన సేవలు అందించడమే కాక, గ్రంథాలయ సిబ్బంది సహితం నూతన మార్పులను నేర్చుకొనే అవకాశం ఉంటుంది. అంతే కాక తక్కువ సమయంలో ఎక్కువ మంది పాఠకులకు, మెరుగైన, నాణ్యమైన సేవలు అందించగలుగుతున్నారు. వివిధ గ్రంథాలయాలను అనుసంధానించడం (Net working) వలన విద్యార్థులు, ఉపాధ్యా యులు, పరిశోధకులు తమకు కావలసిన పుస్తకాలు ఎక్కడ లభ్యం కాగలవో తెలుసుకో గలుగుతున్నారు.




Author : **Dr. B. Sattaiah**
Pub. by Commonwealth Publishers Pvt. Ltd. 4831/24, Prahlad St., Ansari Road, Garia Gani, New Delhi-2.
1/8 Demmy, XVIII, 251p., Rs.990/-

"Information Technology in University Libraries" అనే ఈ గ్రంథాన్ని ఉస్మానియా విశ్వవిద్యాలయ గ్రంథపాలకులు డా. బి. సత్తయ్య .రచించారు. వీరు ఇదే అంశంపై పరిశోధన చేసి డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ విశ్వవిద్యాలయం నుండి పిహెచ్. డి పట్టా పొందారు. తమ పరిశోధనా గ్రంథాన్ని పుస్తక రూపంలో ప్రచురించారు.

ఈ గ్రంథాన్ని ఏడు అధ్యాయాలుగా విభజించారు. వాఙ్మయసూచి, అనుక్రమణికలు ఉన్నాయి. తొలి అధ్యాయంలో, సాంకేతిక సమాచార పరిచయం, విభాగాలు, కంప్యూటర్ టెక్నాలజీ, హార్డువేర్, కృత్రిమ మేథస్సు, దత్తాంశాలు, నెట్‌వర్కులు, ఇంటర్‌నెట్, సారాంశాలను విపులంగా వివరించారు.

రెండవ అధ్యాయం-సాహితీసమీక్షలో గతంలో వెలువడిన పుస్తకాలను పరిశీలించి, ఇప్పటి వరకూ జరిగిన పరిశోధన వివరాలను పొందుపరిచారు. మూడవ అధ్యాయంలో పరిశోధనా ప్రణాళిక, విధానాల గురించి వివరించారు.

నాల్గవ అధ్యాయంలో భారత దేశంలోని విశ్వవిద్యాలయ గ్రంథాలయాల గురించి సమగ్రంగా వివరించారు. ప్రాచీన గ్రంథాలయాల నుండి, ఆధునిక గ్రంథాలయాలవరకు జరిగిన అభివృద్ధిని పట్టికలు, గ్రాఫ్‌ల రూపంలో చక్కగా వివరించారు.. ఆంధ్రప్రదేశ్‌లోని ముఖ్యమైన విశ్వవిద్యాలయాలను ఎంపిక చేసుకొని వాటి గురించి విపులంగా తెలిపారు ఐదవ అధ్యాయంలో. ఆరవ అధ్యాయంలో సమాచార వివరణ, విశ్లేషణ, ఈ విశ్లేషణ 22 పట్టికలు, 7 చిత్రపటాలుగా రూపొందింది. ఏడవ అధ్యాయంలో లోపాలను తెలిపి, తగిన సూచనలతో కూడిన ముగింపునిచ్చారు.

గ్రంథాలయ సిబ్బందికి ఎంతో ఉపయోగకరం ఈ పుస్తకం. ముఖ్యంగా గ్రంథాలయాలపై సమాచార విజ్ఞాన ప్రభావంపై పరిశోధన చేసే వారికి, గ్రంథాలయ శాస్త్రం విద్యార్థులకు, ప్రధానంగా గ్రంథాలయ శాస్త్రం అధ్యాపకులకు ఎంతో విలువైన సమాచారం అందిస్తుందీ పుస్తకం.

హార్డు బోర్డు ఉండటంవలన పుస్తకంవెల రు.990/-. ఇదే పుస్తకాన్ని పేపర్‌బ్యాక్ ఎడిషన్ ప్రచురిస్తే వెల తగ్గే అవకాశం ఉంది. అందరికీ అందుబాటు ధరలో ఉంటే బాగుంటుంది.

**- నిరుడి యాదగిరి**